# Joint Press Release of the 9th Round of India-China Military Commander-Level Meeting

January 25, 2021

## భారత్-చైనా 9వ విడత కమాండర్ స్థాయి సమావేశానికి సంబంధించి ఉమ్మడి పత్రికా ప్రకటన

జనవరి 25, 2021

చైనా-భారత్ సైనిక దళాల 9వ విడత కమాండర్ స్థాయి సమావేశం జనవరి 24న, చైనా వైపున ఉన్న మోల్డో-ఛుషుల్ సరిహద్దు సమావేశ స్థానంలో జరిగింది. పశ్చిమ సెక్టార్‌కు చెందిన చైనా-భారత్ సరిహద్దు ప్రాంతాల్లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి బలగాల ఉపసంహారణపై ఇరు పక్షాలు నిక్కచ్చిగా మరియు లోతుగా తమ అభిప్రాయాలను పంచుకున్నాయి.

సానుకూల, ఆచరణాత్మక మరియు నిర్మాణాత్మకంగా ఈ విడత సమావేశం జరిగిందని, పరస్పర విశ్వాసం మరియు అవగాహనను మరింతగా పెంపొందించేందుకు ఇది దోహదం చేస్తుందని ఇరు పక్షాలు అంగీకరించాయి. ఫ్రంట్‌లైన్ బలగాలను త్వరగా ఉపసంహరించుకునే అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఇరు పక్షాలు సమ్మతించాయి. తమ దేశాల నేతల మధ్య కుదిరిన ముఖ్యమైన ఏకాభిప్రాయాలను అనుసరించాలని, చర్చలు మరియు సంప్రదింపులకు సంబంధించి తగిన జోరును కొనసాగించాలని, అలాగే ఘర్షణాత్మక వైఖరిని ఉమ్మడిగా తగ్గించేందుకు వీలుగా సాధ్యమైనంత త్వరలోనే 10వ విడత సైనిక దళాల కమాండర్ స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని వారు అంగీకారం తెలిపారు.

ఫ్రంట్‌లైన్ బలగాలు నిగ్రహం పాటించడంలో భరోసానిచ్చేవిధంగా, పశ్చిమ సెక్టార్‌కు చెందిన చైనా-భారత్ సరిహద్దులోని ఎల్ఏసీ వెంబడి పరిస్థితిని స్థిరీకరించడం మరియు నియంత్రించడంలో తమ సమర్థవంతమైన ప్రయత్నాలను కొనసాగించాలని అలాగే ఉమ్మడిగా శాంతి మరియు ప్రశాంతతలు నెలకొనేలా చేయడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**జనవరి 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.